

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,7 డిశంబర్ 2025

8 పేజీలు


# అంబేద్కర్ సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయి..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** యావత్ భారతదేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన దృఢమైన రాజ్యాంగం, ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.శనివారం డా.బీ.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతికార్యక్రమాన్ని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్వీవీ సత్య నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జన, దళిత, బహుజన,ప్రజాసంఘాలు నాయకులు పూల మాలలువేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంతి డీఎంఈ వీసీ డాక్టర్ బాబ్జి ఏర్పాటు చేసిన జై భీమ్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో కీబోర్డ్ ప్లేయర్ సుందరపల్లి ఫణి కుమార్, యడ్ల కుటుంబరావు, పి.విరబాబు, ప్రసాదరావు, బృందం అంబేద్కర్ జీవితవిశేషాలతో కూడిన గీతాలాపన అలరించింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసినసమావేశంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ అనేకదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి ఉత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. ఆయన చదువుకోవడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితుల నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర అనంతరం దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు పాటుపడిన అంబేద్కర్ జీవిత విధానం, అందించినసేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని,ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో కాకినాడ మునిసిపల్‌కార్పొరేషన్ ఎస్ఈ వెంకట రావు,దళిత, బహుజన,ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

-నిడదవోలు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "ప్రజా దర్బార్"లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

-ప్రజల నుంచి స్వయంగా అర్జీల స్వీకరణ.. త్వరితగతిన అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్"లో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోటాలో పెన్షన్లు అందించాలని సంబంధిత బాధితులు మంత్రి దుర్గేష్‌ను కోరారు. 22ఏ నిషేధిత జాబితా భూముల విషయమై ఆన్ లైన్ లో తలెత్తుతున్న సమస్యలను ప్రస్తావించగా వెంటనే కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత,సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సహకార సొసైటీల సమస్యతో పాటు ఇళ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలు మంత్రి దృష్టికి రాగావెంటనే సంబంధిత

- తరువాయి 2లో..

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరవెంకట సత్యనారాయణస్వామివారి దర్శనార్థం రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీస్వామివారి సన్నిధికివిచ్చేశారు. ఆయనకు ముందుగా వేద పండితులు, ఆలయ అర్చకులు, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- తరువాయి 2లో..



## కాకినాడ జెసిగా అపూర్వ భరత్ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు.అపూర్వభరత్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు జిల్లాకు చెందిన పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఇంతకుముందు ఆయన చింతూరు ఐటిడిఎ పీవోగా బాధ్యతలు నిర్వహించారు. కాకినాడ జిల్లా జెసిగా పనిచేసిన రాహుల్ మీనా బదిలీపై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు కమిషనర్‌గా వెళ్ళారు. సుమారు 50 రోజుల తర్వాత కాకినాడ జిల్లా జెసిగా అపూర్వ భరత్ బాధ్యతలు చేపట్టారు.

అనంతరం పలువురు జిల్లా అధికారులు జెసిని పరిచయం చేసుకున్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్వో జె.వెంకట్రావు,కాకినాడఆర్డీవో ఎస్.మల్లిబాబు, జిల్లాపౌరసరఫరాలశాఖ అధికారి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 63వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 63వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లాఎస్పీ బిందు మాధవ్ హోంగార్డ్‌ల గౌరవ వందనం స్వీకరించారు.

పెరేడ్ కమాండర్ హోంగార్డ్ నెం.22 కె.రాజేష్‌నాయుడు నేతృత్వంలో 63వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ మును పురస్కరించుకుని లయబద్ధంగా పెరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1946లో బొంబాయిలో శాంతిభద్రతలపరిరక్షణ కోసం సమాజంలో కొంతమందితో పోలీసువారికి సహాయంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసారని, 1963 డిసెంబరు 6నరాష్ట్రంలోహోంగార్డ్స్ వ్యవస్థ ప్రారంభించబడినదన్నారు. కాకినాడ జిల్లాలో 390 మంది హోంగార్డులు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 951 హోం గార్డులు పనిచేస్తున్నారన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ అంతర్గత భద్రత, క్రైం నియంత్రణ తదితర కేటగిరీలందు పనిచేస్తున్నారన్నారు. అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి పరిస్థితుల్లో విధులు నిర్వహించడం, విఐపిల బందోబస్తులు, దసరా నవరాత్రులు వంటి ఉత్సవాల సమయంలో బందోబస్తులు,ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు వంటివాటిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.2025 సంవత్సరానికి మూడవ క్వార్టర్ 27 మంది హోంగార్డ్సు పిల్లలకు మొత్తం రూ.52,500లు, హెచ్‌జీలకు మెడికల్ బిల్ నిమిత్తం రూ.10వేలు చొప్పున మొత్తం రూ.90 వేలు సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరు చేయబడింది. విధులలోమరణించిన ముగ్గురు

- తరువాయి 2లో..

## అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశానికే ప్రగతి

**-ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** దేశానికి దశ,దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి డా.బాబా సాహెబ్‌అంబేద్కర్‌అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ మరియు పంచాయితీ వద్ద జరిగిన కార్యక్రమాలలో ఆయనపాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం,చూపించినమార్గంనిత్య అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం మనదేశంలో పరిఢవిల్లుతుందంటే అందుకు డా.బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప చెక్కుచెదరని రాజ్యాంగాన్ని ఆయన మనదేశానికి అందించారని కీర్తించారు.

# ఐటీడీఏలో 'ఆధార్' నమోదు కేంద్రం ప్రారంభం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో ప్రతీ వ్యక్తి ఆధార్ నమోదు చేసుకునే విధంగా ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రాజెక్టు అధికారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఆధార్ నమోదు చేసుకునే విధంగా ఐటీ సొల్యూషన్ ద్వారా ఆధార్ నమోదు కేంద్రాన్ని ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి మొత్తం 72 ఆధార్ కిట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలకు ఆధార్ అప్డేట్ తో పాటు బయోమెట్రిక్స్ అదేవిధంగా న్యూ ఆధార్ కార్డులు చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డులలో జిల్లాల మార్పిడి, అలాగే పేర్లలో తప్పులు పడిన వాటిని మార్చడం జరుగుతుందన్నారు అదేవిధంగా మొబైల్ నెంబరు లింకు మార్చడం జరుగుతుందన్నారు. ఎవరికైనా ఆధార్ కేంద్రాలు వివరాలు కావలసి ఉంటే సెల్ నెంబర్ 9573029869 నెంబర్లో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. అదేవిధంగా కొత్త ఆధార్ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి విధివిధానాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ డివిఎస్ రమణ, పీఎంయు అధికారి మోహన్, ఆధార్ కేంద్రాల పరివేక్షకులు ప్రదీప్ కుమార్, సునీల్ కుమార్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

- ఏపీఐఐసీ డైరెక్టర్ పెద్దిరాజు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : సమ సమాజ స్థాపన కోసం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి ఏపీఐఐసీ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యువత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు త్రిమూర్తులు, ముప్పన మోహన్ కుమార్, జెట్టి మధు, మర్రిచెర్ల శ్రీను, చెక్క లోవ రాజు, వెచ్చం లోవ, కేబుల్ రాజు తదితరులు ఉన్నారు.

# జెఎన్టీయుకె ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

**– ఈ నెల 10వ తేదీ నుండి 14 వరకు నిర్వహణ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్టియు కాకినాడ యూనివర్సిటీ ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల వాలీబాల్ పోటీలు ఈ నెల ది.10-12-2025 నుండి 14-12 -2025వ తారీఖు వరకు జరుగనున్నాయి. 10వ తేదీ సాయంత్రం 4గంటలకు ఇండోర్ స్టేడియంలో టోర్నమెంట్ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ఛాన్సలర్ డా. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లపై సమాచారం అందించడానికి మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు జెఎన్టీయుకెలోని వీసీ కాన్ఫరెన్స్ హాలులో ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు.

ఈ టోర్నమెంట్లో సుమారు 138 జట్లు పాల్గొనున్నాయి. టోర్నమెంట్ 4 పూల్స్గా విభజించడం జరిగినది. పూల్ 'ఏ' మరియు పూల్ 'బి' జెయన్టియుకె స్టేడియంలో, పూల్ 'సి' – రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, అచ్చంపేటలో, పూల్ 'డి' – ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్, సూరంపాలెంలో జరుగనున్నాయి. లీగ్ మ్యాచ్ – జెయన్టియుకె స్టేడియంలో జరుగుతాయి. 6 రాష్ట్రాల నుండి 2 వేల మంది క్రీడాకారులు, 250 మంది కోచెస్ మరియు మేనేజర్స్, 100 మంది వాలీబాల్ టెక్నికల్ అఫీసియల్స్ పాల్గొనున్నారు. జెయన్టియుకెలో జరిగిన మ్యాచ్లకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ జరుగు పోటీలలో మొదటి 4 స్థానాలలో నిలిచిన జట్లను ఆల్ ఇండియాకు అర్హత సాధిస్తాయి.

# జెఎన్టీయుకెలో అక్రిడిటేషన్ & ర్యాంకింగ్స్పై రెండువారాల ఎఫ్డిపి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ, కాకినాడ (జేఎన్టీయూకే) ఆధ్వర్యంలో "నాణ్యత హామీ మరియు సంస్థ ప్రతిష్ఠ : అక్రిడిటేషన్ & ర్యాంకింగ్స్పై దృష్టి (క్వాలిటీ అష్యూరెన్స్ అండ్ ఇనిస్టిట్యూషనల్ రెప్యూటేషన్ : ఎ ఫోకస్ ఆన్ అక్రెడిటేషన్ & ర్యాంకింగ్స్)" అనే అంశంపై రెండు వారాల ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్డిపి) డిసెంబర్ 01 నుండి 10, 2025 వరకు ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా అక్రెడిటేషన్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి, పరిశోధన మరియు పరిపాలనా నాణ్యతను పెంపొందించడానికి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకింగ్స్ మెరుగుపరిచేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అధ్యాపకులకు అందించడమే లక్ష్యం. ఈ ఎఫ్డిపికి ప్రొఫెసర్ జి.వి.ఆర్. ప్రసాద రాజు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం, ఛైర్మన్గా నాయకత్వం వహించగా, డాక్టర్ బి.లీలాకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్, ఈసీఈ విభాగం, కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. జేఎన్టీయూకే నియంత్రిత మరియు అనుబంధ కళాశాలల నుండి 348 మంది అధ్యాపకులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి వరంగల్, ఎన్ఐటి రూర్కెలా, ఎన్ఐటికె సూరత్కల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, విఐటి, బెంగుళూరు మరియు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ పూణే వంటి వంటి సంస్థల నిపుణులు ఎన్బిఎ & ఎన్ఎఎసి అక్రెడిటేషన్, ఎన్ఐఆర్ఎఫ్ మరియు అంతర్జాతీయ ర్యాంకింగ్ విధానాలు, దృష్టి – లక్ష్యం – కార్యక్రమ విద్యా లక్ష్యాల అనుసంధానం, ఫలితాల ఆధారిత విద్యా విధానం, నిరంతర నాణ్యతాభివృద్ధి, ఈ-పాలన & పారదర్శకత, పరిశోధనా సంస్కృతి & విద్యా ప్రావీణ్యత అంశాలపై సాంకేతిక సెషన్లు నిర్వహిస్తున్నారు.

మొదటి వారంలో భాగంగా, 01-12-2025న ప్రొ.టీ. రమేష్ (ఎన్ఐటి వరంగల్) అక్రెడిటేషన్ ఫ్రేమ్వర్క్, సెల్ఫ్ అసెస్మెంట్ రిపోర్ట్ (ఎస్ఎఆర్) తయారీ మరియు మూల్యాంకన పద్ధతులపై లోతైన అవగాహన కల్పించగా, 02-12-2025న ప్రొ. సరత్ బాబు (ఎన్ఐటి వరంగల్) సివోలు, పివోలు, పిఎస్వోలు మరియు గ్రాడ్యుయేట్ అట్రిబ్యూట్స్ పై స్పష్టమైన వివరణ అందించారు. 03-12-2025న ప్రొ. వేణు గోపాల్ (ఎన్ఐటి వరంగల్) సివో-పివో మ్యాపింగ్ మరియు నిరంతర నాణ్యతాభివృద్ధి పద్ధతులను వివరించగా, 04-12-2025న ప్రొ.జి.యేసురత్నం (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ప్రొ. ఎన్.లక్ష్మణ్ (ఎన్ఐటికె సురత్కల్) ఎన్బిఎ పియర్ టీమ్ను ఎదుర్కోవడంలో పాటించాల్సిన సమర్థవంతమైన విధానాలు మరియు జాగ్రత్తలు తెలియజేశారు. 05-12-2025న ప్రొ. ఎన్.వి.ఎస్.ఎన్ శర్మ (ఎన్ఐటి వరంగల్) నిరంతర నాణ్యతాభివృద్ధి, కోర్స్ ఫైల్స్ వంటి అంశాలపై దృష్టి సారించగా, 06-12-2025న ప్రొ. ఉగ్రసేన్ సుమన్ (ఎన్ఐటి రౌర్కెలా) విజన్-మిషన్ పీఈవోలు రూపకల్పన మరియు ఎస్ఎఆర్ ప్రమాణాల డాక్యుమెంటేషన్ను విశ్లేషణాత్మకంగా వివరించారు. జేఎన్టీయూకే ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఎఫ్డిపి, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధికి మరియు సంస్థల నాణ్యత, ప్రతిష్టను మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మొదటిపేజీ తరువాయి

అధికారులతో మాట్లాడారు.కొన్ని సమస్యలను అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. మంత్రి కందుల దుర్గేష్ స్పందన పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండల తహశీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవుని దర్శించుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

మొదటిపేజీ తరువాయి

దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, ఏఈఓ అనకాపల్లి ప్రసాద్, టెంపుల్ సూపరింటెండెంట్ యనమల అప్పారావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ గణపతి పాల్గొన్నారు.

# ఘనంగా 63వ హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

హెూంగార్డ్స్ కుటుంబసభ్యులకు లోగ్ ఫండ్ ద్వారా చెక్కులు అందజేశారు. హెూంగార్డ్స్ మరణించిన, పనిచేయలేని స్థితిలో వున్నవారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వాలు ఈ పథకాలు తీసుకొని రావడం జరిగింది. ఈ సంవత్సరంలో 15 మందికి లోగ్ ఫండ్ ద్వారా మొత్తం రూ.6.50 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. 2025 మే నెలలో ప్రమాదవశాత్తూ మరణించిన హెూంగార్డ్ నెం.683, సిహెచ్.దుర్గాప్రసాద్ కుటుంబానికి రూ.30 లక్షలు చెక్కు మరియు వారి పిల్లల చదువు నిమిత్తం 4లక్షలు మొత్తం 34 లక్షలు అందజేయడం జరిగింది. ముగ్గురు డ్యూటీలో మరణించిన హెూంగార్డ్స్ కుటుంబాలకు రూ.10 వేల చొప్పున రూ.30 వేలు ప్యూనరల్ ఛార్జెస్ జిల్లా హెూంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ మంజూరు ఫ్లాగ్ ఫండ్ (జిల్లా పోలీస్ ఫండ్) నుండి రూ.10వేలు చెక్కులు మంజూరు చేయడం జరిగింది. డ్యూటీలో మరణించిన కారణంగా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్గ్రేషియా మంజూరు చేసి ట్రెజరీ నుంచి చెల్లించడం జరిగింది. 60 మంది హెూంగార్డుల కానిస్టేబుల్ ర్యాంక్ కి వినియోగించబడి తగిన శిక్షణ ఇవ్వడం, వారిలో కానిస్టేబుల్గా సెలెక్ట్ అయిన 15 మంది హెూంగార్డులకు అభినందనలు తెలిపారు.

అనంతరం హెూంగార్డ్స్ తరుపున హెూంగార్డ్స్ డిఎస్పీ పి.కిరణ్కుమార్, డిఎస్పీ వి.శ్రీహరిరావు, హెూంగార్డ్స్ ఆర్ఐ ఎం.ఎన్.మూర్తి, కె.వెంకటరావు కాకినాడ జిల్లా ఎస్పీ బింధుమాధవ్ను మొమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డీపీవో ఎఎస్పీ దేవరాజ్, మనీష్, పాటిల్, కాకినాడ జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ, హెూంగార్డ్స్ డిఎస్పీ పి.కిరణ్ కుమార్, డిఎస్పీ వి.శ్రీహరిరావు, హెూంగార్డ్స్ ఆర్ఐ ఎం.ఎన్.మూర్తి, ఆర్ఐ కె.వెంకటరావు, ఇనస్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సుమారు 360 హెూంగార్డ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఉసులుమర్రు గ్రామ పరిధిలో డిసెంబర్ 6 వ తేదీ శనివారం పేకాట ఆడుతున్న 4 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 4,170/- రూపాయల నగదు మరియు 52 పేక ముక్కలు సీజ్ చేశారు. వారి పై పెరవలి ఎస్ఐ యం. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరొక కేసులో పెరవలి మండలం ఖండవల్లి గ్రామ పరిధిలో పేకాట ఆడుతున్న10 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 20,010/- రూపాయల నగదు మరియు 52 పేక ముక్కలు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దివ్యాంగుల హక్కులు గౌరవాన్ని ప్రోత్సహించాలి

– సామర్లకోట ఎంపిపి బొబ్బ రాడ సత్తిబాబు



**సామర్లకోట,మేజర్‌న్యూస్** :దివ్యాంగుల హక్కులు గౌరవాన్ని ప్రోత్సహించడం వారి శ్రేయస్సు గురించి అవగాహన పెంచడం ఈ దినోత్సవ లక్ష్యం అని సామర్లకోట ఎంపిపి బొబ్బ రాడ సత్తిబాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం దినోత్సవాన్ని స్థానిక భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ 2 పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి సమాజంలోని దివ్యాంగుల హక్కులు గౌరవాన్ని ప్రోత్సహించడం వారి శ్రేయస్సు గురించి అవగాహన పెంచడం ఈ దినోత్సవ లక్ష్యం అని తెలిపారు. తదుపరి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అమలకంటి శ్రీనివాస రావు మరియు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్లు ఎన్ సత్య నారాయణ మరియు ఇతర సేవా సంస్థల వారు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఎమ్ఈఓ 2 పి. పుల్లయ్య మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి మాత్రమే ఆలోచనలకు కాదు అని నినాదం వారి ఆత్మవిశ్వాసానికి సంకల్పానికి ప్రత్యేక%శీ%గా నిలుస్తుందని తెలిపారు. భవిత కేంద్రం టీచర్లు మోకా అనిత పద్మావతి ఐ ఈ డి ఎస్ ఎస్ టీచర్లు జీవివి ప్రసాద్ బేబీ నాగేశ్వరి సమగ్ర శిక్ష ద్వారా రవాణా స్టైఫెండ్ అండ్ ఎస్కార్ట్ అలవెన్స్ స్కాలర్‌షిప్ ఫిజియోథెరపీ వంటి సౌకర్యాలతో పాటు పదో తరగతిలో అనేక రాయితీలు ఉన్నాయని తెలియజేశారు. దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులు కు వివిధ విభాగంలో గేమ్స్ నిర్వహించి బహుమతులు పంచారు. బహుమతులు అందించిన దాతలకు ఎమ్ఈఓ 2 పి. పుల్లయ్య భవిత కేంద్రం టీచర్స్ ఎమ్ అనిత, సూర్య పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అమలకంటి శ్రీనివాస్ రావు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్ సత్యనారాయణ మన పెద్దాపురం ట్రస్ట్ నాయకులు నరేంద్ర జిల్లా మానవ హక్కుల ప్రెసిడెంట్ నూతలపాటి అప్పలకొండ హైస్కూల్ హెడ్ మాస్టర్లు తోటకూర సాయిరామ్ కృష్ణా ఎస్ శ్రీదేవి ఎమ్ఆర్ సి స్టాఫ్ తదితరుల లయన్స్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

– పాల్గొన్న ఎంపిడిఓ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిడిఓ పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తి, సిబ్బంది మహేష్, సుధాకర్, రోజా, లీల, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8వ తేదీ సోమవారం యధాతధంగా జిల్లాలో 'మీకోసం'

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక – కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు డిసెంబర్ 8 వ తేదీ సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్, డివిజన్, మున్సిపల్, మండల, గ్రామ/వార్డు సచివాలయ స్థాయిల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం" యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ వేదిక ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతిపత్రాలను ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే, అర్జీల స్థితి తెలుసుకోవడానికి పౌరులు 1100 నంబర్‌కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు లోబడి జిల్లా కేంద్రానికి వొచ్చే బదులు డివిజన్ మండల స్థాయి అధికారులకు మీ అర్జీలు అందచేయాలని, వాటిపై జిల్లా కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు పరిష్కార నేపథ్యంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలు స్వీకరణ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సహకారం అందించేందుకు రాత సహాయకుల ఏర్పాటు, రిసెప్షన్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. వికలాంగులకు అనుకూల సౌకర్యాలు, తాగునీరు వంటి వసతులు సిద్ధం చేయాలని, సిఎమ్‌వో రిపోర్టులు సమయానికి పంపాలని జిల్లా మీకోసం నోడల్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.జిల్లా – మున్సిపల్ –మండల స్థాయి అధికారులు కలెక్టరేట్ నుంచి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అలాగే, పౌర సేవలు మరింత మెరుగుపడేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.


# సీనియర్ సిటిజన్స్ చట్టం పటిష్ఠంగా అమలు

– ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తల్లితండ్రులు, సీనియర్ సిటిజన్స్ సంరక్షణ సంక్షేమ చట్టంను పటిష్ఠంగా అమలు చేయాలని, ఈ చట్టానికి ట్రిబ్యునల్ అధికృత అధికారిణి పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి సూచించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పెద్దాపురం డివిజన్ పరిధిలో ఇప్పటివరకు సుమారు 39 కేసులు నమోదు అయ్యాయని, వాటిలో 10 కేసులు పరిష్కరించడం జరిగిందని, మిగతా కేసులు వివిధ స్థాయిలలో ఉన్నాయని, ఆమె తెలిపారు. అలాగే మిగతా కేసులలో కూడా బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని, ఆమె తెలిపారు. తల్లితండ్రుల సంక్షేమం, సంరక్షణ చూడని పిల్లలకు వారి ఆర్థిక పరిస్థితి ఆధారంగా నెలకు రూ.10వేల వరకు తల్లితండ్రులకు చెల్లించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,34,140/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.64,141/–లు, కేశఖండన ద్వారా రూ.5,640/–, తులాభారం ద్వారా రూ.500/–, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.17,595/– మొత్తం రూ.2,22,016/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామస్థులు, వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాన సమాచార శాఖ కమీషనర్ చావలి సునీల్ ప్రత్యేక పూజలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రధాన సమాచార శాఖ కమీషనర్ చావలి సునీల్ ప్రత్యేక పూజలు చేపట్టారు. భీమేశ్వర స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన కమిషనర్ కు ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ చైర్మన్ కంటే జగదీశ్ మోహన్ ల ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం వారు భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నంది మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేసారు. అనంతరం ఆలయ అధికారి స్వామి వారి ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ మల్లిబాబు, జిల్లా దేవాదాయశాఖ అధికారి కె.నాగేశ్వరరావు, కాకినాడ తనిఖీదారు వి. ఫణీంద్ర కుమార్, పోలీసు, రెవెన్యూ శాఖ సిబ్బంది దేవస్థానం అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# పెరవలిలో గోదావరి జలాల ఓవర్ హెడ్ రిజర్వాయర్

**- వాటర్ గ్రిడ్ పథకం భూమి పూజకు పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం**
**- ఈ నెల 3 వ వారంలో విద్యేశ్వరం, పెరవలిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లు**
**- విజ్జేశ్వరం నుండి వేసే పైప్ లైన్ మ్యాప్, స్థలం పరిశీలించిన మంత్రి దుర్గేష్**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించే జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ పథకానికి ఈ నెల మూడో వారంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా భూమిపూజ చేయించనున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం పెరవలి ఇరిగేషన్ కార్యాలయానికి ఈ ఏర్పాట్లు నిమిత్తం వచ్చిన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకం అమలుకు రూ 1400 కోట్ల రూపాయలు మంజూరు చేశాయని ఈ పథకంలో భాగంగా విజ్జేశ్వరం బ్యారేజ్ నుండి గోదావరి నీటిని శుద్ధి చేసి పైపులైన్ల ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తామని అన్నారు. అందుకోసం పెరవలి లో గల ఇరిగేషన్ స్థలం వద్ద భారీ భూగర్భ మంచినీటి ట్యాంకును నిర్మించనున్నామని అన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 854 గ్రామాలకు ఇక్కడి నుండి నీటిని సరఫరా చేస్తామన్నారు. పెరవలి వద్ద 5 లక్షల లీటర్ల నీరు పట్టే విధంగా 30 సెంట్ల స్థలంలో ఈ ట్యాంకు నిర్మిస్తామన్నారు. పెరవలిలోని జలవనరులశాఖ కార్యాలయం వద్ద ఓవర్ హెడ్ రిజర్వాయర్ నిర్మాణానికి ఈ నెల మూడవ వారంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా భూమిపూజ చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు. రిజర్వాయర్ నిర్మాణం, సభ నిర్వహణకు అవసరమైన స్థలాల్ని అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఆయన వెంట ఆర్ డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసబాబు, ఏఈ సాయికుమార్, జల వనరుల శాఖ ఏఈ ఎన్. బాలమురళి, పెరవలి సర్పంచి గంగోలు సీతమ్మ, ఎంపీ టీసీ సభ్యురాలు రాపాక ప్రమీల, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ కూటమి నాయకులు బొడ్డు రామాంజనేయులు, సలాది కృష్ణమూర్తి, నాగిరెడ్డి నాగేశ్వరరావు, సలాది శ్రీహరి, తాసిల్దార్ కే నిరంజన్, ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు నివాళి



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డి.క్రాంతికుమార్ అంబేద్కర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, టి.ఎల్.పద్మ, సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, ప్రజానాట్యమండలి రొంగలి వీర్రాజు, ఎస్.బంగార్రాజు, ఎస్.మరిడయ్య, జి.పెంటయ్య, అప్పన్న, నరసింహమూర్తి, సుబ్బలక్ష్మి, చంటి, సత్య, వరలక్ష్మి, అఖిల, నిఖిల, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8న నిడదవోలు ఎస్‌విఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**-నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 8 (సోమవారం) ఉదయం 10 గంటలకు నిడదవోలు ఎస్‌విఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జ్యోతి మాట్లాడుతూ, సోమవారం నిర్వహిస్తున్న జాబ్ మేళాలో అర్హత ఉన్న నిరుద్యోగ యువత హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

కిసాన్ మార్ట్, క్రెడ్ ఆక్సిస్ గ్రామీణ, ఆపాక్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్‌బిఐ కర్డ్స్, ఆర్‌బిఎల్ కర్డ్స్ తదితర సంస్థలు పాల్గొంటున్నాయని, ఇవి పలు ఖాళీల భర్తీకి నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని కె. హరీష్ చంద్ర ప్రసాద్ వెల్లడించారు. 12వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ చదివినవారు లేదా అనుభవం ఉన్నవారు, 19 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులు పాల్గొనవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని చెప్పారు. జాబ్ మేళాకు హాజరు అయ్యే వారు ముందుగానే నైపుణ్యం పోర్టల్‌లో వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95332 21189 నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

## ఘనంగా పెరవలి దేవస్థాన ధర్మకర్తల ప్రమాణస్వీకార కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ కేశవస్వామి మరియు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయాల చైర్మన్‌లు మరియు ధర్మకర్తల మందలి సభ్యులు డిసెంబర్ 6 వ తేదీ శనివారం గ్రామ పెద్దలు, దేవాలయ అధికారులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దేవస్థానం కమిటీలు ఇటీవల నియమించిన సంగతి విదితమే. అందులో భాగంగా కేశవస్వామి ఆలయంకు బట్న రవిబాబును, విశ్వేశ్వర స్వామి ఆలయంకు తాతోలు సత్యనారాయణను చైర్మన్‌లుగా మరియు కొందరిని దేవస్థాన బోర్డు సభ్యులుగా నియమించింది. శనివారం పెరవలి గ్రామంలో కేశవస్వామి ఆలయంలో వీరితో దేవస్థానం ఈవో పి.మహేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి చైర్మన్‌లు బట్న రవిబాబు, తాతోలు సత్యనారాయణలు మాట్లాడుతూ గౌరవ మంత్రి కందుల దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆశీస్సులతో ఈ పదవి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.

# రోటరాక్ట్ యువతి క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరాక్ట్ యువతి క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. స్థానిక వి.ఎస్.లక్ష్మి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో శనివారం ఉదయం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, ప్రత్యేక అతిథులుగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, ఆర్‌ఐసి చైర్మన్ చిరంజీవి రెడ్డి, నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా పి.ఎన్.వి.సాయి స్వరూప్, కార్యదర్శిగా డి.చాందిని, ఉపాధ్యక్షులుగా పి.ప్రీతి, సంయుక్త కార్యదర్శిగా వి.సీత, కోశాధికారిగా జి.వర్ష, ఎడిటర్‌గా బి.కిట్టు, సార్జెంట్ ఎట్ ఆర్మ్స్ గా సాయి రాఘవ, యూత్ సర్వీసెస్ డైరెక్టర్‌గా జి.షర్మిల రెడ్డి, కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్‌గా సిహెచ్.శ్రీపావని, ప్రొఫెషనల్ సర్వీస్ డైరెక్టర్‌గా బి.ప్రశాంతి, ఇంటర్నేషనల్ సర్వీస్ డైరెక్టర్‌గా కే.దుర్గా కార్తిక, క్లబ్ సర్వీస్ డైరెక్టర్‌గా పి.గంగ ఈశ్వరి, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ ఇన్చార్జిగా లలిత, చీఫ్ పేట్రన్ గా కాలేజీ ప్రిన్సిపాల్ వి.సంధ్య లు ఉన్నారు. కాలేజీలో విద్యార్థినులకు అవసరమైన సిమెంట్ బెంచీలను సుమారు 25 వేల రూపాయలు వ్యయంతో పార్కులో ఏర్పాటు చేసిన లెక్చరర్ పద్మజ ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీలో ఇంటరాక్ట్, రోటరాక్ట్ మరియు రోటరీ మూడు దశల్లో క్లబ్బులను ఏర్పాటు చేసి వాటి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక ఫ్రెండ్షిప్ మరియు ఫెలోషిప్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఏ ప్రాంతానికి వెళ్ళినా ఆయా ప్రాంతాలలో ఉన్న రోటరీ క్లబ్బుల నుండి మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి మాట్లాడుతూ మీకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను అందించేందుకు తప్పక కృషి చేస్తానని అన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ వి.సంధ్య మాట్లాడుతూ కాలేజీ స్టూడెంట్స్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ పి.కుమారస్వామి (రాజా వర్మ), వైస్ ప్రెసిడెంట్ వి.శ్రావ్య, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కోశాధికారి ఉదయ చక్రవర్తి, గోవిందరాజులు, మాజేటి పవన్, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి, బదిరెడ్డి వెంకన్న, ఉమామహేశ్వరరావు, డాక్టర్ పరశురామ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణం కారణంగా పెరవలి పెనుగొండ రహదారి మూసివేత




**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి నుండి పెనుగొండ మీదుగా నరసాపురం వెళ్లే మార్టేరు ప్రక్కిలంక రహదారిపై తూర్పు విప్పర్రు, నారాయణపురం, మరియు రాపాక గ్రామాల పరిధిలో కొత్త సిమెంట్ రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో 2025 డిసెంబర్ 8 వ తేదీ నుండి 2026 జనవరి 10 వ తేదీ వరకు ట్రాఫిక్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లుగా రహదారులు మరియు భవనముల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు తెలిపారు. ఈ కాలంలో రహదారి మూసివేత కారణంగా అన్ని వాహనాల రాకపోకలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించబడతాయి.

# వేగంగా ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలు కార్యక్రమం వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 35,391 మంది రైతుల నుంచి 2,63,423.160 మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం విలువ రూ.601.79 కోట్లు కాగా ఇందులో రూ.540.08 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.61.71 కోట్లు జమ చేయనున్నట్లు వివరించారు. మొత్తం 212 ఆర్ఎస్కేలు ఉండగా, అందులో 208 కేంద్రాలు ప్రారంభించామన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కొరకు 49,138 ఎఫ్టీవోలు సృష్టించగా, 43,681 ఎఫ్టీవోల ద్వారా రైతులకు చెల్లింపులు పూర్తయ్యాయని, ఇంకా 5,457 ఎఫ్టీవోలు చెల్లింపులకు సంబంధించి చర్యలు పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో వరి కొనుగోలు జోరందుకుంది. జిల్లాలో మండలాల వారీగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు వివరాలు ఇలా ఉన్నాయి. నిడదవోలు మండలంలో 5,347 మంది రైతుల నుంచి 37,208.840 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 7,522 ఎఫ్టీవోలలో 7,070 చెల్లింపులు జరుగగా రూ.84.97 కోట్లలో రూ.80.45 కోట్లు చెల్లించారు. కోవ్వూరులో 2,524 మంది రైతుల నుంచి 23,985.080 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 3,646 ఎఫ్టీవోలలో 3,316 చెల్లింపులు పూర్తవగా మొత్తం విలువ రూ.56.39 కోట్లు, చెల్లింపులు రూ.52.26 కోట్లు. ఉండ్రాజవరం మండలంలో 2,931 మంది రైతుల నుంచి 23,136.440 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 4,553 ఎఫ్టీవోలలో 3,846 చెల్లింపులు జరిపారు. మొత్తం విలువ రూ.53.02 కోట్లు, చెల్లింపులు రూ.45.74 కోట్లు. బిక్కవోలు మండలంలో 4,484 మంది రైతులు 20,163.560 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 5,615 ఎఫ్టీవోలలో 4,988 చెల్లింపులు జరిగాయి. వరి విలువ రూ.44.63 కోట్లు, చెల్లింపు రూ.40.17 కోట్లు. తాళ్లపూడిలో 1,496 మంది రైతుల నుంచి 17,521.880 మెట్రిక్ టన్నులు తీసుకుని, 2,610 ఎఫ్టీవోలలో 2,318కి చెల్లింపులు పూర్తి చేశారు. మొత్తం విలువ రూ.40.37 కోట్లు, చెల్లింపులు రూ.36.10 కోట్లు. చాగల్లు మండలంలో 2,445 మంది రైతులు 17,153.800 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 3,576 ఎఫ్టీవోలలో 3,354 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.39.23 కోట్లు, అందులో రూ.37.07 కోట్లు చెల్లించారు. అనపర్తిలో 4,115 మంది రైతుల నుంచి 15,041.080 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 5,110 ఎఫ్టీవోలలో 4,433 చెల్లింపులు జరిగాయి. విలువ రూ.32.09 కోట్లు, చెల్లింపులు రూ.28.53 కోట్లు. దేవరపల్లిలో 1,097 మంది రైతుల నుంచి 14,752.760 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 1,621 ఎఫ్టీవోలలో 1,366 చెల్లింపులు చేశారు. వరి విలువ రూ.35.05 కోట్లు, చెల్లింపులు రూ.30.42 కోట్లు. సీతానగరం మండలంలో 1,651 మంది నుంచి 13,669.640 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 2,321 ఎఫ్టీవోలలో 1,979 చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తం విలువ రూ.31.21 కోట్లు, చెల్లింపులు రూ.26.55 కోట్లు. రాజానగరం మండలంలో 1,589 మంది రైతులు 12,859.280 మెట్రిక్ టన్నులు విక్రయించగా 2,093 ఎఫ్టీవోలలో 1,953 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.29.49 కోట్లు, చెల్లింపులు రూ.27.20 కోట్లు. పెరావళిలో 1,728 మంది రైతులు 12,728.160 మెట్రిక్ టన్నులు అమ్మగా 2,587 ఎఫ్టీవోలలో 2,243 చెల్లింపులు పూర్తయ్యాయి. రూ.28.92 కోట్లలో రూ.25.82 కోట్లు చెల్లించారు. నల్లజర్ల మండలంలో 1,217 మంది రైతుల నుంచి 12,440.240 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 1,600 ఎఫ్టీవోలలో 1,526కి చెల్లింపులు జరిగాయి. మొత్తం విలువ రూ.28.81 కోట్లు, చెల్లింపులు రూ.27.42 కోట్లు.కడియం మండలంలో 1,470 మంది రైతులు 10,832.680 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 2,091 ఎఫ్టీవోలలో 1,986 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.25.09 కోట్లు, చెల్లింపులు రూ.24.07 కోట్లు. గోపాలపురం మండలంలో 986 మంది నుంచి 10,052.400 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,141 ఎఫ్టీవోల ద్వారా రూ.19.91 కోట్లు చెల్లించారు. వరి విలువ రూ.23.13 కోట్లు. గోకవరం మండలంలో 929 మంది నుంచి 9,115.000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,104 ఎఫ్టీవోలలో 837 చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తం విలువ రూ.20.80 కోట్లు, చెల్లింపులు రూ.16.09 కోట్లు. కొరుకొండలో 731 మంది రైతుల నుంచి 7,064.120 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 884 ఎఫ్టీవోలలో 603 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.15.51 కోట్లు కాగా రూ.10.86 కోట్లు చెల్లించారు. రంగంపేట మండలంలో 469 మంది నుంచి 4,401.520 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 590 ఎఫ్టీవోలలో 487 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.10.14 కోట్లు, చెల్లింపులు రూ.8.55 కోట్లు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 182 మంది రైతుల నుంచి 1,296.680 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 243 ఎఫ్టీవోలలో 235 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.2.94 కోట్లు కాగా, రూ.2.87 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.

# విద్యార్థులకు పిఠాపురం పోలీసుల కౌన్సిలింగ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీన పిఠాపురం ఆర్ఆర్ బి హెచ్ ఆర్ కళాశాలలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ విషయమై... విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో... విద్యార్థులందరిని పిలిపించి విచారణ జరిపామని, అనంతరం వారి తల్లిదండ్రులు మరియు కాలేజీ యాజమాన్యం సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ విధమైన గొడవలు, గ్రూపు తగాదాలు, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకూడదని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని కఠినంగా సూచించామని, ఇలాంటి ఘటనలకు ఎవరైనా మళ్లీ పాల్పడినట్లయితే... చట్ట పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడతాయిని, తద్వారా వారి భవిష్యత్తులో ఉద్యోగం పొందు విషయంలో అవాంతరాలు ఏర్పడతాయని వారికి స్పష్టంగా తెలియజేశామన్నారు. కౌన్సిలింగ్ ముగిసిన అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

# పాదగయా క్షేత్రాన్ని దర్శించిన ఏపి ఐటీ కమీషనర్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఏపీ ఇన్ఫర్మేషన్ కమీషనర్ చావలి సునీల్ కుటుంబ సమేతంగా పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ & ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారిని సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు, ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అధికారి కనపర్తి నాగేశ్వరరావు, ఆర్డీవో మల్లిబాబు, ఎమ్మార్వో గోపాలకృష్ణ, ఎసై మణి కుమార్, దేవదాయ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణి కుమార్, ఆలయ పండితులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అల్లంరాజు చంద్రమౌళి, అర్చకులు కోట శ్యామ్ సుందర్ శర్మ, కోట ఫణి శర్మ, బమిడిపాటి కామేష్, కైతేపల్లి కుమార్, దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కొప్పిశెట్టి దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రపంచం దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్ అని కానూరు గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చందు అన్నారు.ప్రపంచ దేశాలు రాచరిక వ్యవస్థ రాజకీయాలు అల్లకల్లోలంగా ఉన్న సమయంలో వాటన్నింటికీ భారతదేశము దార్శనికంగా ఉన్నదని కానూరు గ్రామ సర్పంచ్ మధు పూర్ణచంద్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని డిసెంబర్ 6వ తేదీ శనివారం కానూరు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సభలో ఈయన మాట్లాడారు అంబేద్కర్ ఉండడం వల్లే భారతదేశం న్యాయ శాస్త్రం దృఢంగా ఉన్నదని ప్రముఖ న్యాయవాది విన్నపు సుధాకర్ అన్నాడు. అంబేద్కర్ వర్ధంతి ద్వారా ప్రజలు అంబేద్కర్ జీవితంలో తక్కువ స్థాయి నుంచి ప్రపంచానికి అనగా ఎలా ఎదగాలో ఆయన జీవిత చరిత్ర నుండి భారత యువత స్ఫూర్తి పొంది దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సొసైటీ అధ్యక్షులు రాకలపూడి వీర రాజు, బూరుగుపల్లి రాజు, మాస్టర్ నవీన్ కుమార్, అనపర్తి పాపారావు, జనసేన నాయకులు కోల సీతమ్మ నాయుడు, రంకిరెడ్డి ప్రసాద్ కానూరు గ్రామ సచివాలయం 1,2 సిబ్బంది రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఏలూరి శ్రీనుకు మాతృవియోగం

**- పరామర్శించిన బూరుగుపల్లి శేషారావు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కొత్తపల్లి అగ్రహారం గ్రామ దళిత నాయకుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఏలూరి శ్రీను మాతృమూర్తి ఏలూరి మంగ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు డిసెంబర్ 6వ తేదీ శనివారం కొత్తపల్లి గ్రామానికి వచ్చి ఏలూరి శ్రీను కు ధైర్యం చెప్పి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శేషారావు వెంట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్‌చే వైద్య శిబిరం



గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ చే స్పెషల్ క్యాంప్‌లో భాగంగా వి. నాయకంపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో రాజమహేంద్రవరం కు చెందిన డెల్టా హాస్పిటల్ సిబ్బంది డా. కృష్ణవేణి (కన్ను), డా. శిరీష (దంత) మరియు డా. కృష్ణ బాబు (జనరల్ ఫిజిషియన్) సాధారణ వైద్య సేవలు అందించారు. ఈ క్యాంప్‌లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎం.రఘునాథ్ మరియు సిహెచ్. రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ స్పెషల్ క్యాంపు ఆదర్శవంతంగా గ్రామాభివృద్ధికి తోడ్పడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.రమేష్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ సభ్యులను అభినందించారు.

# కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కి ఘన నివాళులు



కాకినాడ, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, సమ సమాజ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కాకినాడ టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ... "సమ సమాజ స్థాపన కోసం, పేద వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు చేసిన కృషిని భారతదేశ చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఆయన సేవలు అజరామరం" అని ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు కూడా హక్కులు ఉంటాయని, వాటి ద్వారానే రాజ్యాధికారం పొందవచ్చని అంబేద్కర్ బలంగా విశ్వసించి, రాజ్యాంగ రూపకల్పనకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ఆయన దూరదృష్టి ఫలితంగానే నేడు ప్రజలు రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగానే పథకాలు అమలు చేస్తున్నారని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబటి చిన్న, తుమ్మల రమేష్, పలివెల రవి, చింతలపూడి రవి సహా పలువురు జిల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ఈనెల10న మహా ధర్నా

– సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రీ సర్వే పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భూమి కోల్పోయిన పేద రైతుల కోసం పోరాటం చేయడం జరుగుతుందని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఖరీఫ్ సీజన్లో నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైయిందని, ఎరువులు కొరత వలన నవంబర్ నెలనాటికి పూర్తి కావలసిన సార్వాపంట డిసెంబర్ నెలకు వచ్చినా పంట చేతికి రాలేదని, మోంథా తుఫాన్ ప్రభావంతో దిగుబడి రాలేదన్నారు. రీ సర్వే పేరుతో చిన్నా చితకా రైతులు భూములు రెవెన్యూ కనుసైగలో నిలువుదోపిడి జరుగుతుందని, ఇలాంటి సమస్యలపై ఈనెల 10 తేదిన స్థానిక పిఠాపురం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద పిఠాపురంలో రైతులను కలుపుకుని మహాధర్నా చేయడం జరుగుతుందన్నారు.

## ఖాళీ స్థలం పన్నులు
# చెల్లించకపోతే జప్తు

– కాకినాడ నగరపాలక సంస్థ హెచ్చరిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఖాళీ స్థలం పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ & స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కాకినాడ నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఖాళీగాఉన్న స్థలాలకు పన్ను చెల్లింకపోవడం, లేదా ఇప్పటికే ఖాళీ స్థలం ఉన్నప్పటికీ పన్ను విధింపునకు సంబంధిత వివరాలు సమర్పించకపోవడం వల్ల నగరపాలక సంస్థ చట్టం–1955 ప్రకారం ఆస్తుల జప్తు చర్యలు అమలులోకి వస్తాయని కాకినాడ నరగపాలక సంస్థ ఇంచార్జ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ స్పష్టంచేశారు. ఖాళీ స్థలయజమానులు తక్షణమే స్పందించి డిసెంబర్ 20వ తేదీ లోపు తప్పనిసరిగా చెల్లించవలసినదిగా ఇంచార్జ కమిషనర్ కోరారు. గడువు దాటిన పక్షంలో ఆస్తి జప్తు చర్యలు నిలుపుదల చేయకుండా అమలు కాబడతాయని ఆయన హెచ్చరించారు. సిటీ సివిక్ సెంటర్ కమిషనర్ కార్యాలయం పరిధి, కాకినాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం శారదాదేవిగుడి సమీపం, సమీప వార్డు సచివాలయం, సంబంధిత వార్డు పరిధి చెల్లించవచ్చునన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



కాకినాడ,మేజర్‌న్యూస్ : సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఇచ్చిన మహనీయుడు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పలివల రవి అనంత కుమార్, అంబటి చిన్న పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నందు ఘాటీ సెంటర్, బ్యాంక్ పేట, రాగంపేట, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఇంద్ర పాలెం సెంటర్ లనందు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సమానత్వం కోసం పోరాడిన యుగ పురుషుడని రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, కుల వివక్షతను తొలగించి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఆశయాలు కార్యాచరణ సాధనకు కృషి చేశారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు నేటి యువత స్ఫూర్తి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు సత్యనారాయణ, పెదపూడి కుమార్, తుమ్మల రమేష్, బుంగా నాగరాజు, కటౌట్ శ్రీను, పాలిక నాని, బత్తిన ఉమా, పొంగా బుజ్జి, సంఘాని నాగూర్, కర్నేడి వరప్రసాద్, కోలా ఎల్లారావు, కంది కృప, పెదపూడి ప్రసాద్, శ్రీనివాస్ చౌదరి, డోకుబుర్ర రాజు, రెడ్డనం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గోలీలపేటలో ఘనంగా అంబేత్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాకినాడ అర్బన్ నియోజకవర్గం గోలీలపేటలో కాకినాడ జిల్లా కో–ఇంచార్జి పలివెల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పసుపులేటి చిన్నిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాకినాడ జిల్లా ఇంచార్జ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల గొంతుక, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసి భరత రాజ్యాంగాన్ని రచించిన డా. బి.ఆర్.అంబేద్కర్ తుది శ్వాస వరకు దేశంలో ఉన్న దళిత, బడుగు, బలహీన వర్గాలకు మేలు చెయ్యడం కోసమే పరితపించారని అన్నారు. ఈవాళ్ళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా నడుస్తున్నాయంటే అది డా.బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బట్టే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్టా కృపారావు మాదిగ, ఎమ్మార్పీఎస్, సామర్లకోట మండల అధ్యక్షులు.. ఎంఎస్‌పి, సీనియర్ నాయకులు మిరియాల వీరబాబు మాదిగ, పువ్వల భాస్కరరావు మాదిగ, ఏడిద నూకరాజు మాదిగ, ఏడిద ప్రసాద్ మాదిగ, తుమ్మలపల్లి చిన్న మాదిగ, దూలపల్లి రవి మాదిగ, నరుకుతి రాజు మాదిగ, చిందడి చిన్న మాదిగ, మిరియాల కుమార్ మాదిగ, తుమ్మలపల్లి చిన్న మాదిగ, మోటుపూరి విజయ మాదిగ, నందిక వీరబాబు మాదిగ, ఖండవల్లి ఇజ్రాయిల్ మాదిగ, సింహాద్రి మాదిగ, గంపల ఏసు మాదిగ, లాజర్ మాదిగ, ఏసు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కానూరు-ఉసులుమర్రు సిసి రోడ్డు పనులు ప్రారంభం

**– రూ.3 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణం**

**– త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** రూ. 3 కోట్ల వ్యయంతో నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని కానూరు–ఉసులుమర్రు సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ మేరకు త్వరితగతిన పనులు పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి దుర్గేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లకు సరికొత్త రూపు రానుందని, వాహనదారుల కష్టాలకు చెక్ పడుతుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓదార్పు ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**– చిన్నారులకు, మహిళలకు దుస్తులు పంపిణీ**







**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఓదార్పు ప్రార్థన మందిరంలో శనివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న ఓదార్పు ప్రార్థన మందిరం 13వ వార్షికోత్సవం పురస్కరించుకొని దైవజనులు సృజనా కుమారి, రాము ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, చిన్నారులకు గార్మెంట్స్ అందజేశారు. దైవజనులు ప్రసాద్, దానియేలు, జెకర్యా, కిషోర్, డేవిడ్, శాంత కుమారీలు క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. అనంతరం విశ్వాసకులకు, గ్రామస్తులకు పెద్ద ఎత్తున ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# అట్టాహాసంగా బంగారం, వెండి వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కాకినాడ, మేజర్ న్యూస్ : బంగారం, వెండి, డైమండ్స్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగిందని ఎన్నికల అధికారి వాకచర్ల సూర్యం, గమిని సత్యం తెలియజేశారు. కాకినాడ దేవాలయం వీధిలో బంగారం, వెండి, డైమండ్స్ వర్తక సంఘం సర్వసభ్య సమావేశంలో ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా సీనియర్ సభ్యులు వాకచర్ల సూర్యం, గమిని సత్యం వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా అనిశెట్టి రామకృష్ణ, సెక్రటరీగా శ్రీనివాస్, ట్రెజరర్‌గా జానీ, జాయింట్ సెక్రటరీగా ఆవుపాటి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వైస్ ప్రెసిడెంట్ పదవికి బహదూర్, మాణిక్యాలరావు పోటీ పడ్డారు. బహదూర్‌కు 80 ఓట్లు, మాణిక్యాలరావుకు 16 ఓట్లు రావడంతో బహదూర్‌ను ఎన్నికనట్లు ప్రకటించారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన అనంతనం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి వాకచర్ల సూర్యం ప్రకటించారు. ప్రెసిడెంట్‌గా అనిశెట్టి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా బహదూర్షా, సెక్రటరీగా శ్రీనివాస్, ట్రెజరర్‌గా జానీ, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణలు ఎన్నికైనట్లు ప్రకటించారు.

అదేవిధంగా వర్తక సంఘ భవన కమిటీ ప్రెసిడెంట్‌గా పులవర్తి సీతారామమూర్తి, ఉపాధ్యక్షులు బ్రహ్మానందం, సెక్రటరీ మట్టపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ రాంబాబు, ట్రెజరర్ బవిరిశెట్టి విశ్వనాథంలు ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అనిశెట్టి రామకృష్ణను కార్యవర్గ సభ్యులను జనసేన నాయకుడు దుగ్గన బాజ్జీ భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు పట్నాల రామును నూతన కార్యవర్గ సభ్యులను కూడా గణంగా సత్కరించారు. ఈసందర్భంగా అనిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో 9వ సారి కూడా అధ్యక్షుడుగా తనను ఏకగ్రీవంగా ఎన్నికున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బంగారం, వెండి, డైమండ్స్ వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బాధితులపై దాడులు, తప్పుడు నివేదికలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : బాధితులపై దాడులకు రెచ్చగొట్టడమే కాకుండా, కలెక్టర్ కు తప్పుడు నివేదిక ఇచ్చిన మైనింగ్ ఏడి, ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేసారు. రంపచోడవరం మండలం నరసాపురం మెటల్ క్వారీవలన పంటపొలాలు నష్టపోతున్నాయని, ఇల్లు పగుళ్ల వస్తున్నాయని, టీవీలు పాడైపోతున్నాయని గతంలో నరసాపురం గ్రామానికి చెందిన బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు బాధితుల ఘోషను పట్టించుకోకుండా క్వారీ కి అన్ని అనుమతులు ఉన్నాయని సాకుతో బాధితుల యొక్క సమస్యను పరిష్కరించకుండానే గతంలో మైనింగ్ ఏడి, రంపచోడవరం తాసిల్దార్ తప్పుడు నివేదికలు ఇవ్వటం జరిగిందని. ప్రస్తుతం ఇదే అంశంపై దిరిసనపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు కూడాక్వారీ వల్ల ఇబ్బంది కలుగుతుందని గత కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులు చేయటం వలన ఫిర్యాదును తప్పుదోవ పట్టించడానికి గ్రామంలోని కొంతమందిని రెచ్చగొట్టి ఫిర్యాదుద్దారులను బెదిరిస్తూ స్థానిక మైనింగ్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ నూరు పోసిందని, అనుకున్న ప్రకారమే ఫిర్యాదు చేసిన వాళ్ళని బెదిరించి తెల్ల పేపర్ల మీద సంతకాలు చేయించారని. ధైర్యంగా నిలబడిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామ వెలువేత వేసి బెదిరించడం జరిగిందని. దీనిపై కూడా పోలీసు అధికారులకు ఐటిడి అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి గత నెల 19 వ ఫిర్యాదు చేయడం జరిగిందని. అప్పుడే పోలీసు అధికారులు స్థానిక అధికారులు చర్యలు తీసుకొని ఉండుంటే సమస్య గొడవల వరకు వచ్చేది కాదని, మళ్లీ 24వ తేదీన బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారికి ఫిర్యాదు చేయడంతో అదే రోజు దిరిసిన పల్లి గ్రామానికి ఎంక్వైరీ పేరుతో మైనింగ్ ఏడి రంపచోడవరం తాసిల్దార్ మరియు కొంతమంది సిబ్బంది వచ్చినప్పుడు తాను అక్కడే ఉన్నానని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. అధికారులు మరియు మైనింగ్ మాఫియా పన్నిన కుట్ర ప్రకారమే ఫిర్యాదురాలపై మరియు వారికి అండగా ఉన్న నాయకులపై ప్లాన్ ప్రకారం దాడి చేయించడం కాకుండా 24వ తేదీన చేసిన ఎంక్వైరీలో ఎటువంటి గ్రామ బహిష్కరణ జరగలేదని, క్వారీ వల్ల ఎటువంటి ఇబ్బంది జరగటంలేదని జిల్లా కలెక్టర్ కు తప్పుడు నివేదిక



ఇవ్వడాన్ని బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. క్వారీకి అన్ని అనుమతులు ఉంటే మైనింగ్ మాఫియా స్థానిక అధికారులను ఎందుకు డబ్బులతో మేనేజ్ చేస్తుందని ఆయన ప్రశ్నించారు.

సమస్య కళ్ళు ముందు కనిపిస్తున్న అధికారుల సమస్య ఏమి లేదంటూ పై అధికారులకు నివేదికలు ఇవ్వటం చూస్తా ఉంటే వీరికి ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో అర్థం అవుతున్నాయి అని. గతంలో నర్సాపురంలో ఎంక్వైరీ పేరుతో వచ్చినప్పుడు కూడా కొంతమంది గ్రామస్తులను రెచ్చగొట్టి బాధితులపై దాడులు చేయించారని, అదే ప్లాన్ ను దిరిసనపల్లి గ్రామంలో కూడా అమలు పరిచారని దీని వెనకున్న అధికారులును అంత తేలిగ్గా వదిలి పెట్టేది ఉండదని ఎలాంటి దాడులు జరిగిన బాధితులకు న్యాయం జరిగే వరకూ వారి తరఫున ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ మేరకు బాధితులు మైనింగ్ ఏడి కలెక్టర్కు ఇచ్చిన తప్పుడు నివేదికను ఆదివాసి సంక్షేమ పరిషత్ కు అందజేసినట్లు ఆయన తెలియజేశారు. నష్టపోతున్న బాధితులకు న్యాయం చేయకుండా అధికారులకు ముడుపులు ఇస్తూ క్వారీ నడిపిస్తున్న వారిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. బాధితులకు జరుగుతున్న అన్యాయంపై ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకుని సామర్లకోట మండలం గూడపర్తి గ్రామంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దళిత సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పిట్టా జానకి రామారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగం రాజు యువత,జల్లి సుధాకర్,అంగన్వాడీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గౌరీశంకర్లని దర్శించుకుని 15000 విరాళం అందించిన ముదునూరి



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉత్సవాల ద్వారా మానవ సంబంధాలు మెరుగుపడతాయని వైసిపి పార్టీ నరసాపురం పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు అన్నారు. శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ పెద్ద వీధిలో నిర్వహించే గౌరీ శంకర మహోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తన వంతుగా 15000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహించడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు మానవ సంబంధాలు మెరుగుపడతాయి అన్నారు. అలాగే నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, పైల సుభాష్ చంద్రబోస్ తదితర నాయకులు గౌరీ శంకరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ వీరభద్రులు, గరగనత్యాలు, తీన్మార్ వాయిద్యాలతో పాటు, నవదుర్గ, అనాదిగా వస్తున్న బళ్ళ వేషాలను ధరించి పురవీధుల గుండా భారీ ప్రదర్శన చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిపార్వశంతో నగర సంకీర్తన చేశారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన జగ్గిరెడ్డి

**– ఆ మహనీయుని ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి : చిర్ల**



రావులపాలెం,మేజర్‌న్యూస్ : అంతరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం అక్కడి నుంచి బయలుదేరి అమలాపురం నల్ల వంతెన వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సాకా ప్రసన్నకుమార్ కర్రీ నాగిరెడ్డి, కప్పల నాగేశ్వరరావు, రామారావు,ఇతర ముఖ్యనాయకులు, కార్య కర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం-సిడిపిఓ అరుణ



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో యంపిపిఎస్ పాఠశాల నందు జరిగిన మెగా తల్లితండ్రులు-ఉపాధ్యాయులు సమావేశానికి హాజరైన తల్లిదండ్రుల అందరికి బాల్యవివాహాల నిర్మూలన చట్టంపై అవగాహనా కల్పించడం జరిగింది. బాల్య వివాహం భవిష్యత్తులో విషాదం, బాల్య వివాహం బాధలతోనే మొదలు అంటూ సీడీపీఓ అరుణ బాల్య వివాహం చేయడం వల్ల బాలికల రక్షణ, చదువు, ఆరోగ్యం, బాల్యం, వారి కలల సాకారం ఇలా అన్ని రకాలుగా నష్టం కలిగితుందని ఆమె అన్నారు. లక్ష్మీపురం గ్రామం బాల్య వివాహ రహిత గ్రామంగా రూపొందడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ సీడీపీఓ అరుణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మొల సతీష్, లక్ష్మీపురం అంగన్వాడి టీచర్ వీరమ్మ, వెలుగు సిబ్బంది నాగమణి, స్కూల్ టీచర్స్ మరియు స్కూల్ వైస్ చైర్మన్ వెట్టి ఈరమ్మ మరియు గ్రామస్తులు గంగా భవాని, జగదీష్, శిరీష తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతు ఆశలు..





- మెట్టలో జోరుగా వరినాట్లు..
- సార్వాలో పంట నష్టం వచ్చినా... ఆశతో దాల్వా పంటకు సిద్ధం
- ప్రకృతి కలిసి వచ్చేనా..? దైవం అనుకూలించేనా..?
-రైతుకు దిక్కెవరు..? -అప్పుల ఊబిలో రైతు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి వ్యవసాయ సాగు చేసే రైతన్న ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోతూనే ఉన్నాడు. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదు అన్న మాటలు నాయకులకు మాటలుగానే మిగులుతున్నాయి తప్ప ఆర్థిక సాయం అందించే నాథుడే కానరావడం లేదు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు ప్రకృతి విలయతాండవం ఆడినప్పటికీ లేచి నిలబడి వ్యవసాయ సాగునే చేస్తూ ఉన్నాడు. ఇదంతా మనకు కళ్ళకు కట్టినట్లు కనబడుతున్నా ఏమీ చేయలేని పరిస్థితి. రైతు పంట పండించకపోతే మనకు తిండి దొరకదు అన్న మాటలు వాస్తవం. రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు నామమాత్రంగా ప్రకటిస్తున్నాయి తప్ప పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం అందించే పరిస్థితి కనబడటం లేదని పలు రైతులు వాపోతున్నారు. సార్వా పంటలో మెట్ట ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలంలోని గండేపల్లి వరి -7,520 ఎకరాలకి పంట నష్టం 375 ఎకరాలు వరి చేను నేలకు ఒరిగింది.. పాడయింది.. మినుము - 1037 ఎకరాలు సాగు చేయగా ఇందులో పంట నష్టం 421 ఎకరాలు పాడయింది. మొక్కజొన్న 72 ఎకరాలకు పంట నష్టం 56 ఎకరాలు పోయింది. అయినప్పటికీ రైతుకు వ్యవసాయ సాగుపై ఆశ చావక దాల్వా పంటకు తయారవుతున్నారు. మండలంలో ఏడు వేల ఐదు వందల 20 ఎకరాలకు గాను దాల్వా పంట సుమారు 5000 ఎకరాలు సాగు చేసే పనిలో ఉన్నట్లు స్థానిక వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. అడుగడుగునా రోజుకో తుఫాన్, గంటకో తుఫాన్‌లాగా ప్రకృతి ప్రళయతాండవం ఆడుతున్నప్పటికీ రైతన్నలు ఆశలు చావక వ్యవసాయ సాగు చేస్తున్నారు. ప్రకృతి..? ప్రభుత్వము..? ఏది ఏమైనా కష్టపడి పంట పండించే రైతన్నకు అప్పులు తప్పడం లేదు. అయినా రైతులకు వ్యవసాయ సాగుపై ఆశ చావడం లేదు.

## అద్భుత సంగీత ప్రపంచానికి నీరాజనం అందిద్దాం

- మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** అద్భుత సంగీత ప్రపంచానికి నీరాజనం అందిద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు నిచ్చారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6, 7 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్‌ను కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే ఘనంగా సత్కరించారు. బొబ్బిలి వీణను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ప్రతిపాదనలు అందించినట్లు కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ జనరల్‌కు వెల్లడించారు. సంబంధిత అంశాన్ని ఫాలో అప్ చేయాల్సిందిగా కోరారు. అదే విధంగా రాష్ట్ర విభజన కారణంగా కోల్పోయిన అనేక కళా సంస్థలు ఏపీకి రావాల్సిన అవసరం ఉందని,ప్రత్యేకించిసంగీత,నాటక,నృత్యశిక్షణసంస్థ కేటాయించాల్సిందిగా కేంద్రానికి ప్రతిపాదనలు అందించామని ఈ సందర్భంగా మంత్రి



కందుల దుర్గేష్ గుర్తుచేశారు.కళారూపాలపై నేటి తరంలో అనురక్తి కలిగించాలని, కూటమి ప్రభుత్వం కళారూపాలను ముందుకు తీసుకెళ్లాలని ఆలోచిస్తుందని ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు, శ్యామశాస్త్రి తదితర తెలుగు వాగ్గేయకారులను స్మరించుకున్నారు.

## కాకినాడ జిజిహెచ్‌కు కార్డియాలజిస్ట్ నియామకానికి కృషి

- పలువురు రోగులను పరామర్శించిన మంత్రి సుభాష్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి హృదయ రోగ వైద్యుల నియమకానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఆయన పర్యటించి పలు వార్డులు సందర్శించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ, జనరల్ సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న పలువురిని మంత్రి పరామర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లావణ్య కుమారిను వైద్యులు, ఆసుపత్రి నిర్వహణ విషయమై అడిగి తెలుసుకున్నారు. జిజిహెచ్ లో వైద్య సిబ్బంది కొరత ఉందని, ముఖ్యంగా గుండె వైద్య నిపుణులు నియామకం లేక రోగులు ఇబ్బంది పడుతున్నట్లు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన వైద్యురాలు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసి వెళ్లడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గుండె అత్యవసర వైద్యం దృష్ట్యా వైద్యుల నియామకానికి చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి సుభాష్ స్పందిస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా కార్డియాలజిస్ట్ నియామకానికి కృషి చేస్తానన్నారు. ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న



కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, ఆసుపత్రి పరిపాలనాధికారి ఎం.శ్రీధర్, సిఎస్ఆర్ ఎంఓ కోమలి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి కార్డియాలజీ ఐసీయూలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కుటుంబ సభ్యులను, సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్న పి.గన్నవరంకు చెందిన జర్నలిస్ట్ విత్తనాల నాగ కిషోర్ లను మంత్రి సుభాష్ పరామర్శించారు.

## అంబేత్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- విద్యా, ఉద్యోగం కోసం పోరాడుదాం- ఎస్.ఎఫ్.ఐ.



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరే షన్ (ఎస్.ఎఫ్.ఐ.) ఆధ్వర్యంలో డా. బి. ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ బాయ్స్ హాస్టల్‌లో హాస్టల్ వార్డెన్ ప్రసాద్‌బాబు, ప్రభుత్వ ఐటిఐ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.లోవరాజు, ఎం.గంగా సూరిబాబు లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు, మూర్తి మాట్లాడుతూ నేటి విద్యార్థులు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని బాగా చదవాలి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యని కాషాయీకరణ చేయాలని, విద్యారంగంలో అసమానతలు తీసుకురావాలని చూస్తున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా తీసేయడం కోసం పాలకవర్గాలు చూస్తున్నాయని ఆరోపించారు. చదువుకున్న ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు కనీస మెస్ ఛార్జీలను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని, 3 వేల రూపాయల కాస్మొటిక్ ఛార్జీలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐటిఐ విద్యార్థులకు నేర్చుకున్న విద్యకు సంబంధం లేకుండా ఇంటర్న్‌షిప్ ఇస్తున్నారని, విద్య సంబంధిత ఇంటర్న్‌షిప్ మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు లోవరాజు, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, కాకినాడ నగర అధ్యక్షులు వాసుదేవ్, నగర కార్యదర్శి సత్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


### డిసెంబర్ 21 నుండి కాకినాడలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

- జె.వి.వి. ఆధ్వర్యంలో నిర్వహణ
- పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర జె.వి.వి. నేతలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ 21 నుండి 23 వరకు జెఎన్టీయుకెలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ యూటిఎఫ్ హెూంలోజరిగినమీడియా సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ అంటూ ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ ఉందన్నారు. పాఠశాల, మండల, జిల్లాస్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించామన్నారు. డిసెంబర్ 21 నుండి 23 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కాకినాడలో జరుగుతాయని, 200 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, 200 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సురేష్ మాట్లాడుతూ సైన్స్ ఫలాలు అందరికీ అందాలన్నారు. కాకినాడలో జరిగే సంబరాల్లో ఇస్రో సైంటిస్టులతోపాటు సిసిఎంబి రిటైర్డ్ సైంటిస్ట్ రాధ తదితరులు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు, జి.మురళీధర్, జిల్లా అధ్యక్షులు కె.ఎం.ఎం.ఆర్. ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు డా. ఎన్.సూర్యనారాయణ, ఎం.రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు వి.సత్యనారాయణరెడ్డి, నగర అధ్యక్షుడు డా. ఆలపాటి శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు

## శనేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని మందపల్లి గ్రామంలో వేచేసిన శనే శ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు .వేకువ జాము నుంచే స్వామివారి సర్వదర్శనాలు, తైలాభి షేకాలకు క్యూ కట్టారు.ఆలయ ప్రాంగణంలో పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.2,30,420 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనరు,ఈవో డి.సురేష్ బాబు తెలిపారు.